**ప్రజల మాట ప్రగతి బాట**

**బెల్లంపల్లి నియోజకవర్గం**

# ఆశీర్వదించండి.. అండగా ఉంటా..

- బీఆర్ఎస్ బెల్లంపల్లి నియోజకవర్గ అభ్యర్థి దుర్గం చిన్నయ్య
- భీమిని మండలంలో ప్రచారం



భీమిని : వడాల గ్రామంలో ప్రచారం చేస్తున్న దుర్గం చిన్నయ్య

భీమిని, నవంబర్ 24 : ప్రజలు ఆదరించి మరోసారి గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ బెల్లంపల్లి నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. శుక్రవారం భీమిని మండలంలోని అక్కలపెల్లి, లక్ష్మీపూర్, వడాల గ్రామాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ నిరంజన్ గుప్తా, ఎంపీపీ పోతురాజుల రాజేశ్వరి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం చేశారు. ప్రజలు దుర్గం చిన్నయ్య ఘన స్వాగతం పలికారు. అనంతరం దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దారన్నారు. రైతుబంధు, రైతు బీమా, కల్యాణలక్ష్మి, దళితబంధు, న్యూట్రిషన్ కిట్‌లు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేసిందన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో స్థానికంగా ఉండి ప్రజలకు సేవలందించానన్నారు. ఎన్నికల సమయంలో వలస వచ్చి ఓట్లు కొని గెలుస్తామనుకునే వారికి ప్రజలు ఎన్నికల్లో గట్టి బుద్ధి చెప్పాలన్నారను. నిత్యం ప్రజల్లో ఒకడిగా ఉండే నాకు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు ఎల్లాగౌడ్, ఎంపీటీసీ శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యుడు ఆరీఫ్, అక్కపల్లి సర్పంచు కమల, ఉపసర్పంచ్ భీమయ్య, నాయకులు పోతురాజుల లక్ష్మణ్, పోతురాజుల రాజయ్య, పుల్లూరి శేఖర్, సూరం మల్లేశ్, మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వర్‌గౌడ్, తరుణ్‌సింగ్, జైపాల్‌సింగ్, కార్యకర్తలు పాల్గొన్నారు.



తాండూర్ ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ సాలిగామ బానయ్య, నాయకులు

**బూదాకుర్థులో బీఆర్ఎస్ నాయకుల ఇంటింటా ప్రచారం**

బెల్లంపల్లిరూరల్, నవంబర్ 24: బెల్లంపల్లి మండలంలోని బూదాకుర్థ గ్రామంలో శుక్రవారం బీఆర్ఎస్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్యకు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ప్రతి ఇంటికీ తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు.ప్రచారంలో సర్పంచ్ వేముల కృష్ణమూర్తి, జడ్పీ వైస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ, ఎంపీటీసీ పొట్లపల్లి సుభాష్‌రావు, బీఆర్ఎస్ నాయకులు కొమ్మెర లక్ష్మణ్, పలువురు నాయకులు, కార్యకర్తలున్నారు.

**తాండూర్ మండలంలో..**

తాండూర్, నవంబర్ 24 : పలు గ్రామాల్లో బీఆర్ఎస్‌నాయకులు ప్రచారం చేశారు. ద్వారకాపూర్‌లో బుగ్గ దేవస్థానం చైర్ పర్సన్ మాసాడి శ్రీదేవి, సర్పంచ్ మాసాడి శారద, సీనియర్ నాయకుడు మాసాడి నారాయణ, మాసాడి సత్తయ్య, భీమ రాజ్‌కుమార్, మిట్ట వేణుగోపాల్, రుకుం తిరుపతి, ఏల్పుల శంకర్, గుగ్గిల్ల రాజబాబుగౌడ్, రుకుం ప్రసాద్, కొమ్మ మల్లేశ్, నందిపేట ఇస్తారి, పుర్ర శేఖర్, ఎల్లాకుల రవి, చంద్రగిరి శ్రీనివాస్, మాసాడి రామకృష్ణ, మిట్ట శ్రీనివాస్, వేల్పుల సురేశ్, కాసిపేట గ్రామంలో ఎంపీపీ పూసాల ప్రణయ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తాండూర్‌లో జడ్పీటీసీ సాలిగామ బానయ్య, కో ఆప్సన్ సభ్యుడు రహ్మత్‌ఖాన్, మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షుడు కంపెల చిన్నయ్య, మైనార్టీ మండల అధ్యక్షుడు ఎండీ గౌస్, నాయకులు జావేద్, బీఆర్ఎస్ తాండూర్ టౌన్ అధ్యక్షుడు ముస్కె సాగర్, బీఆర్ఎస్ యూత్ మండల ఉపాధ్యక్షుడు మంతెన శివకృష్ణ, మైనార్టీ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అచ్చలాపూర్‌లో ఏఎంసీ డైరెక్టర్ గట్టు సంతోష్‌కుమార్, వైస్ ఎంపీపీ దాగాం నారాయణ, సర్పంచ్ దాగాం శంకరమ్మ, ఉప సర్పంచ్ అడ్వాల సత్యనారాయణ, నాయకులు దాగాం పాపయ్య, మాదారంలో ధరావత్ మంగీలాల్, బోడ సతీశ్, రామగోని మహీదర్‌గౌడ్, మండలంలోని బోయపల్లి, అచ్చలాపూర్, తాండూర్ గ్రామాల్లో సబ్బని కృష్ణ ఆధ్వర్యంలో సబ్బని రాజేంద్రప్రసాద్, అంబాల రాజన్న, మిట్టపల్లి కుమార్, బోగ, అశోక్, గిరిజన గ్రామాల్లో నర్సాపూర్ ఉప సర్పంచ్ మడావి ప్రభాత్‌రావ్, వార్డు సభ్యుడు ఆత్రం కన్నయ్య, బాబురావ్, గిరిజన నాయకులు తలండి తిరుపతి, టేకం గంగు, తొడసం సోము బీఆర్ఎస్ నాయకులు, అలాగే మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి చిన్నయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండలంలోని ద్వారకాపూర్ గ్రామంలో మాసాడి లక్ష్మణ్ తన అనుచరులతో కలిసి మాసాడి శ్రీదేవి, సాలిగామ బానయ్య, మాసాడి శారధ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



వేమనపల్లి : జక్కెపల్లిలో ప్రచారం చేస్తున్న మండల అధ్యక్షుడు వేణుమాధవ్‌రావు

**వేమనపల్లి మండలంలో..**

వేమనపల్లి, నవంబర్ 24 : మండల కేంద్రంతో పాటు బుయ్యారం, జిల్లెడ, జక్కెపల్లి తదితర గ్రామాల్లో శుక్రవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోలి వేణుమాధవ్‌రావు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బెల్లంపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి దుర్గం చిన్నయ్యను మళ్లీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు కుబిడె వెంకటేశం, వైస్ ఎంపీపీ ఆత్రం గణపతి, స్థానిక సర్పంచులు కొండాల్‌రెడ్డి, గోగర్ల శ్రీనివాస్, కుబిడె మధుకర్, నాయకులు కోరెకొప్పుల అశోక్‌గౌడ్, సీనియర్ నాయకులు పురాణం లక్ష్మీకాంత్, రుద్రభట్ల లక్ష్మీనారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**నెన్నెల మండలంలో..**

నెన్నెల, నవంబర్ 24 : నెన్నెల మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రచారం చేశారు. శుక్రవారం మండలంలోని చిత్తాపూర్, చిన్నవెంకటాపూర్, కొత్తూర్ గ్రామాల్లో ఇంటింటా నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. వీవీ ప్యాట్లతో ఓటు ఎలా వేయాలో ఓటర్లకు వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పనులను చూపిస్తూ ఓటర్లకు వివరిస్తున్నారు. మండలానికి చెందిన వ్యక్తి నిత్యం అందుబాటులో ఉండే దుర్గం చిన్నయ్యను గెలిపించాలని కోరారు. డబ్బులు ఇచ్చే వారిని నమ్మవద్దని మరోసారి కేసీఆర్ ప్రభుత్వం వస్తేనే అభివృద్ధి జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలోబీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సాగర్‌గౌడ్, ఎంపీపీ రమాదేవి, జడ్పీటీసీ శ్యామల, నాయకులు రాంచందర్, ప్రతాప్‌రెడ్డి, మేకల మల్లేశ్, అశోక్‌గౌడ్, ఎంపీటీసీ తిరుపతి, కమల, ఇబ్రహీం, తోట మధు, చీర్ల మొండన్న, సర్పంచ్‌లు మల్లేశ్, పద్మ,కామేర సుధ, సత్తమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.



నెన్నెల: చిత్తాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



బెల్లంపల్లిరూరల్ : బూదాకుర్దులో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## బైండోవర్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

బెల్లంపల్లిరూరల్, నవంబర్ 24: సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు బెల్లంపల్లి నియోజకవర్గం పరిధిలోని అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో నేర చరిత కలిగిన వ్యక్తులు, రౌడీషీటర్లు, అక్రమ మద్యం విక్రేతలు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల్లో మంచి ప్రవర్తన తీసుకువచ్చేందుకు తహసీల్దార్ల ఎదుట బైండోవర్ చేసినట్లు బెల్లంపల్లి ఏసీపీ పీ సదయ్య తెలిపారు. ఆరు నెలల పాటు బైండోవర్ నిబంధనలు అతిక్రమించమని సొంత పూచీకత్తు సమర్పించిన వ్యక్తులు నిబంధనలు అతిక్రమిస్తే పూచీకత్తుకు లోబడి ఉన్న నగదు రికవరీ చేయడమే కాకుండా వారిపై కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. కేసులు నమోదైన వ్యక్తులను రాబోయే ప్రతీ ఎన్నికల్లో హిట్‌లిస్ట్‌లో పెడతామన్నారు. వారిపై ఎప్పుడూ నిఘా ఉంటుందని తెలిపారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించినా, శాంతిభద్రతలకు భంగం కలిగించినా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ సదయ్య తెలిపారు.

## సోషల్ మీడియాలో అసభ్య మెసేజ్‌లు పెడితే చర్యలు

బెల్లంపల్లిరూరల్, నవంబర్ 24: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సోషల్‌మీడియా, యూట్యూబ్‌చానెళ్లు, ఫేస్‌బుక్,ఇన్‌స్టాగ్రామ్ లలో అసభ్య మెసేజ్‌లు పెట్టే రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రూప్ అడ్మిన్లపై ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోనున్నట్లు వన్‌టౌన్ సీఐ బన్సీలాల్ తెలిపారు. ఏదైనా రాజకీయ పార్టీలను గానీ, కులాన్ని, మతాన్ని ఉద్దేశ్యపూర్వకంగా కించపరుస్తూ అసభ్యపదజాలంతో మెసేజ్‌లు, షోషల్ మీడియాలో పోస్టులు పెట్టేవారితో పాటు సంబంధిత గ్రూప్ అడ్మిన్లపై కూడా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల నిబంధనలకు లోబడి సత్ప్రవర్తన కలిగి ఉండాలని సీఐ బన్సీలాల్ సూచించారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

తాండూర్, నవంబర్ 24 : ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని తాండూర్ సీఐ కే శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం తాండూర్ గ్రామంలోని అశోక్‌నగర్ నుంచి కొత్త గుడిసెల కాలనీ మీదుగా తాండూర్ పోలీస్ స్టేషన్ వరకు 60 మంది తాండూర్ సర్కిల్ పోలీస్ సిబ్బంది, ఇండియన్ రిజర్వు బెటాలియన్ బలగాలతో కలిసి ప్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాండూరు, మాదారం ఎస్‌లు రాజశేఖర్ ,అశోక్‌తో పాటు ఏఎస్‌ఐలు హెడ్ కానిస్టేబుల్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న వృద్ధులు



సుంపుటంలో ఓటు హక్కు వినియోగించుకున్న వృద్ధురాలు

వేమనపల్లి, నవంబర్ 24 : మండలంలోని 80 సంవత్సరాలు పైబడిన వృద్ధులు శుక్రవారం ఓటు హక్కు వినియోగించుకున్నారని పీవో విజయ్‌కాంత్ తెలిపారు. ఎన్నికల సిబ్బంది వృద్ధుల ఇండ్లకు వెళ్లి పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకునేలా అవకాశం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో కుమారస్వామి, వోపీవో రాకేశ్‌కుమార్, మైక్రో అబ్జర్వర్ ప్రభాకర్, పోలీసు శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సిరాజ్, బీఎల్‌వో సరోజ పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశం వాయిదా

వేమనపల్లి, నవంబర్ 24 : వేమనపల్లి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా పడినట్లు ఎంపీడీవో లక్ష్మయ్య తెలిపారు. మళ్లీ సమావేశం తేదీని త్వరలో తెలియజేస్తామని తెలిపారు.

# బీఆర్ఎస్‌తోనే మరింత అభివృద్ధి సాధ్యం

- సిర్పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కోనేరు కోనప్ప



కన్నెపల్లి : ప్రచారం చేస్తున్న సిర్పూర్ బీఆర్ఎస్ అభ్యర్థి కోనేరు కోనప్ప

భీమిని, నవంబర్ 24 : బీఆర్ఎస్‌తోనే ప్రజల సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని సిర్పూరు బీఆర్ఎస్ అభ్యర్థి కోనేరు కోనప్ప అన్నారు. శుక్రవారం భీమిని మండలంలోని తంగళ్లపల్లి, చిన్న తిమ్మాపూర్, పెద్ద తిమ్మాపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం అనేక పథకాలను అమలు చేసి రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా నిలిపారన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు ప్రజలు నమ్మవద్దన్నారు. కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కన్నెపల్లి మండలంలో..**

కన్నెపల్లి, నవంబర్ 24 : మండలంలోని మాడవెల్లి, అయితపల్లి, బొత్తపల్లి, సాలిగాం గ్రామాల్లో కోనేరు కోనప్ప ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ బీఆర్ఎస్‌నే ప్రజలు గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో దహెగాం జడ్పీటీసీ శ్రీరామరావు, సర్పంచ్ లక్ష్మి, ఉపసర్పంచ్ విజయ, నాయకులు సంతోష్‌గౌడ్, రమేశ్, మల్లేశ్, నర్సయ్య, మోహన్‌రావు, వెంకటేశ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.